క్లుప్తంగా

జిల్లా ఖోఖో జట్టుకు కారెంపూడి విద్యార్థులు

కారెంపూడి: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు స్థానిక బ్రహ్మనాయుడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం అనంత శివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా బాలబాలికల ఖోఖో జట్ల ఎంపికలు గత ఆదివారం నరసరావుపేటలో జరిగాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు షేక్ షారూఖ్, సీహెచ్ నగవర్ధన్, కామాక్షి, అనూష, షాన్వాజ్, ఏసమ్మలు జిల్లా బాలబాలికల ఖోఖో జట్లకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరు ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో జిల్లా జట్టుకు ఆడనున్నారని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్ఎం అభినందించారు.

శభాష్ వలంటీర్



పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణం 6వ వార్డు సచివాలయం సంజీవరెడ్డినగర్ 2 సచివాలయం పరిధిలో ఉంటున్న బాణావత్ శివాల నాయక్‌కి ఆక్సిడెంట్ అవ్వటంతో విజయవాడలో చికిత్స పొందుతుండటంతో వలంటీర్ చల్లగిరి దుర్గారావు విజయవాడకు సొంత ఖర్చుతో వెళ్లి పింఛన్ నగదు అందజేశారు. దీంతో పట్టణ ప్రజలు చల్లగిరి దుర్గారావును అభినందించారు.

రెంటచింతలలో చోరీ

రెంటచింతల: మండల కేంద్రం రెంటచింతలలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. ఎస్ఐ సామెల్ రాజీవ్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉట్లస్తంబాల సెంటర్లో నివాసం ఉంటున్న ఏలే పుల్లారావు భార్య రమణకుమారితో కలిసి మంగళవారం పెదకాకాని ఆలయంకు వెళ్లి బుధవారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చారు. మెయిన్ డోర్‌కు ఉన్న తాళాన్ని కోసి దుండగులు 84గ్రాముల బంగారం, 60తులాల వెండితోపాటు సుమారు రూ.15వేల నగదు అపహరించినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. నరసరావుపేట క్లూస్ టీం నిశితంగా పరిశీలించి ఆధారాలను సేకరించారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

రెంటచింతల: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని కన్నెగంటి హనుమంత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు. గురువారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపధ్యాయులు సింహాద్రి మోహన్‌కు, జిగురు చంద్రశేఖర్‌కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉపాధ్యాయునికి ఉన్న గుర్తింపు మరెవ్వరికి లేదనే విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు. అనంతరం పురస్కార గ్రహీతలను సన్మానించారు. సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య, వైఆర్ఎస్ స్కూల్ కరస్పాండెంట్ ఏచూరి వెంక సైదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో భార్య, అత్తపై దాడి

రెంటచింతల: మద్యం మత్తులో భార్య, అత్తపై కత్తితో ఓ వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రం రెంటచింతలలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన మామిడి జాన్ మద్యం సేవించి భార్య సుశీల, అత్త శాంతమ్మతో ఘర్షణ పడి క్షణికావేశంతో కత్తితో దాడి చేయగా సుశీల, శాంతమ్మకు గాయాలు కాగా వారిని గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఇరువురిని ఇంటికి పంపించగా భార్య సుశీల ఫిర్యాదు మేరకు భర్త జాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తేన్నట్లు ఎస్ఐ సామేల్ రాజీవ్ కుమార్ తెలిపారు.

ఉప్పలపాడు ఇన్‌చార్జి సర్పంచ్‌గా మొగిలి

వెల్దుర్తి: మండలంలోని ఉప్పలపాడు గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్‌గా మొగిలి గోవిందయ్య గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. గత పంచాయతీ ఎన్నికలలో పెద్ద మనుషుల ఒప్పందం మేరకు ఇప్పటి వరకు సర్పంచ్‌గా పనిచేసిన మేచారి వెంకటరమణ దీర్ఘకాలం సెలవు పెట్టడంతో ఉపసర్పంచ్‌గా ఉన్న మొగిలి గోవిందయ్య ఇన్‌చార్జి సర్పంచ్ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి విభేదాలు లేకుండా సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఒప్పందం ప్రకారం సర్పంచ్ బాధ్యతలను అప్పగిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పదవీబాధ్యతలు నిర్వహించిన వెంకటరమణను అభినందించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన మొగిలి గోవిందయ్యను అభినందించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల కోటిరెడ్డి, నాయకులు సింగాల వెంకటేశ్వర్లు, కర్పూరపు కోటిరెడ్డి, మందా సీతారామిరెడ్డి, కొప్పనాతి సత్యం తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలకు విశేష స్పందన

కారెంపూడి: స్థానిక బ్రహ్మనాయుడు జెడ్పీ హైస్కూల్లో గురువారం జరిగిన జగనన్న సురక్ష ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో వందలాది పేదలకు ఉచిత వైద్య సేవలను వైద్యులు, వైద్య సిబ్బంది అందించారు. సుమారు 800 మంది ప్రజలు శిబిరానికి హాజరై తమకున్న అనారోగ్య సమస్యలను డాక్టర్లకు చూపించుకున్నారు. డాక్టర్లు రాసిన మందులను అక్కడే ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ బి.రఘు ప్రసాద్, ఎంఎస్ ఆర్థో, డాక్టర్ డి.నాగేంద్రబాబు, ఎండీ జనరల్, డాక్టర్ డి.పార్వతి, పీహెచ్‌సీ డాక్టర్లు విజయానాయక్, దుర్గారావు, ఎం.రమ్య వైద్య శిబిరంలో రోగులకు సేవలందించారు. శిబిరంలో ముందుగా ఓపీ రాయించుకుని తర్వాత జగనన్న సురక్ష కార్డు పొంది షుగర్, బీపీ పరీక్షలు చేయించుకుని వారి అనారోగ్య సమస్యల ప్రకారం ఆయా విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్లకు చూపించుకున్నారు. అలాగే కళ్ల సమస్యలున్న వారి కోసం ప్రత్యేక శిబిరాన్ని కంటి వైద్య నిపుణులు నిర్వహించారు. ఆయుర్వేద డాక్టర్ ఉదయలక్ష్మి కూడా ప్రత్యేక సేవలందించారు. జెడ్పీటీసీ షేక్ షఫీ, సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్, ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్డీ కసిన్యానాయక్, మాజీ సొసైటీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, ఎంపీటీసీలు షేక్ ఆరీఫ్, అంతరగడ్డ ఏసోబు వైద్య శిబిరం



ఓపీ రాయించుకుంటున్న రోగులు

ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు డబ్బు ఖర్చు లేకుండా ప్రభుత్వం అందించిన ఉచిత వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కంటి చూపు సమస్య ఉన్న వారికి కళ్ల జోళ్లను కూడా ప్రభుత్వం ఉచితంగా అందించనుందని కంటి వైద్య నిపుణులు తెలిపారు. పెద్ద సమస్యలను గుర్తిస్తే ఆరోగ్యశ్రీ ఉన్న సంబంధిత హాస్పటల్స్‌కు వైద్యులు సిఫారసు



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో బీపీ చెక్ చేయించుకుంటున్న ఎంపీపీ శ్రీనివాసరావు

చేశారు. వచ్చిన రోగులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలను సేవలందిస్తున్న వారికి పెట్టారు. 104 సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ల్యాబ్ టెక్నీషియన్స్, సూపర్‌వైజర్లు విధులను నిర్వహించారు.

గడప గడపకు కార్పోరేట్ వైద్యం

మాచర్ల రూరల్: ప్రతి గడపకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారని ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని కంభంపాడు గ్రామం వైద్య శిబిరంలో రోగులకు కిట్లను అందజేసి మాట్లాడారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్యమందించేందుకు ప్రతి ఇంటికి సిబ్బంది వెళ్ళి సర్వే నిర్వహించి వారికి శిబిరాలలో విలువైన వైద్య పరికరాలతో పరీక్షలు జరుపుతున్నారన్నారు. ఎంపీడీఓ సరోజనిదేవి, సర్పంచ్ యశోదమ్మ, మాజీ సర్పంచ్ ఆరికట్ల చంద్రారెడ్డి, ఫ్రాన్సిస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వెస్లి, వైద్యులు ఎస్.ప్రదీప్‌కుమార్, ఆర్ రవి, జాని, రేవతి, ఎంఈఓ అల్లి సురేష్, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, విజయమ్మ, కార్యదర్శి బిట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరినీ ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యం

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికి ఎంతో మేలు జరుగుతుందని డీడీవో యార్ల మహాలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మండలంలోని పాలువాయి గ్రామంలో సర్పంచ్ మందలపు విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వెంటనే వారికి వైద్య సహాయం అందచేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రతి మారుమూల పల్లెలో సైతం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందలపు విజయలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, ఈఓపీఆర్డీ అనంత కోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మందలపు హనిమిరెడ్డి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

పిడుగురాళ్లరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు కార్పొరేట్ స్థాయివైద్యాన్ని అందిస్తున్నారని గురజాల డీఎల్‌డీవో గాబ్రూనాయక్ అన్నారు. కామేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష శిబిరాన్ని డీఎల్‌డీవో గాబ్రూనాయక్, ఎంపీడీవో కాశయ్య, తహసీల్దార్ చక్రవర్తి పరిశీలించారు. వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరితపిస్తున్నారని, ఆ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేద్దామని తెలిపారు. చిన్న గ్రామమైన కామేపల్లిలో 620 మంది శిబిరంలో పాల్గొనటం ఎంతో ఆనందంగా ఉందని డీఎల్‌డీవో ప్రశంసించారు. డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ సౌజన్య, ఫణికుమార్, కె.ప్రభావతి, సూపర్‌వైజర్ ప్రభాకర్, సీహెచ్‌వో ప్రకాశరావు, సురేష్‌బాబు, జె.ప్రకాష్, సాయి, గోవిందమ్మ, ప్రవళిక, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు షేక్ నాగుల్‌బి సల్లాం, కొప్పరి వెంకట్రావమ్మ, వెంకటప్పయ్య, సొసైటీ ప్రెసిడెంట్ జి.పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ బండి అంజిరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

వెల్దుర్తి: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కండ్లకుంట సచివాలయం పరిధిలోని కండ్లకుంట, గుడిపాటి చెరువు, చలమలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సీఎం జగన్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు. అందులో భాగంగా గ్రామాలలోని ప్రతి ఇంటిని ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, వలంటీర్లు జల్లెడ పట్టి వివరాలను ఆరోగ్య సురక్ష యాప్ లో నమోదు చేసి అనారోగ్యానికి గురైన వారిని గుర్తించి టోకెన్‌లు ఇచ్చి ఉచితంగా పరీక్షలు చేసి మందులను అందిస్తారన్నారు. ప్రజలను వైద్య శిబిరానికి తీసుకొచ్చి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కార్డులు, మందులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్డు ద్వారా ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా శివరామయ్య, గ్రామ సర్పంచ్ పిన్నెల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీ ఈడెబోయిన వెంకయ్య,



జగనన్న ఆరోగ్య సురక్ష కార్డు గురించి మహిళలకు వివరిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, కండ్లకుంట సొసైటీ అధ్యక్షుడు తాడికొండ పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నెల్లి వెంకటలక్ష్మారెడ్డి, మోదుగుల వెంకటరెడ్డి, తంగిరాల శివారెడ్డి, జంగిలి శ్రీనివాసరావు, గుమ్మా పుల్లయ్య, ఎంపీడీఓ డి.ప్రసాద్, తహసీల్దార్ కోటేశ్వరరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరెడ్డి, వైద్యులు నిజముద్దీన్, శ్రీరామ్, ముఖర్జి, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వలంటీర్లు తదితరులున్నారు.

జ్యోతిరావుపూలే విగ్రహం పనులు వేగంగా పూర్తి చేయాలి



పిడుగురాళ్ల: జ్యోతిరావుపూలే విగ్రహం ఆవిష్కరణ వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాసు అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ఏర్పాటు చేస్తున్న విగ్రహాన్ని పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ విగ్రహాన్ని త్వరగా పూర్తి చేయాలని, విగ్రహ ఏర్పాటులో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలియజేశారు.మార్కెట్‌యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు కుందుర్తి గురవాచారి, యూత్ కన్వీనర్ మందా సుధీర్, బీసీ సెల్ కన్వీనర్ కందులూరి శివయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు గొట్టిముక్కల పవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

పిడుగురాళ్ల: అక్రమంగా తెలంగాణ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ ఎస్.కొండారెడ్డి తెలిపారు. మాచవరం మండలంలో దాడులు నిర్వహించగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన బడుగుల నాగరాజు వద్ద నుంచి 51 సీసాలు అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి బాటిళ్లు సీజ్ చేసినట్లు తెలిపారు. ఆ వ్యక్తి మాచవరం మండలం కావటి సురేష్ అనే వ్యక్తికి అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి ఆ వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఈబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

కారెంపూడి: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ అధికారులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలసి బ్రహ్మనాయుడు జెడ్పీ హైస్కూల్లో గురువారం మానవహారంగా ఏర్పడ్డారు. తహసీల్దార్, ఎంపీడీఓ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఉంటే గ్రామాలు శుభ్రంగా ఉంటాయన్నారు. దానితో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పెంచాల్సిన అవసరాన్ని వివరించారు.

పట్టణాభివృద్ధిలో ఎక్కడా రాజీపడం



మాట్లాడుతున్న పీఆర్కే




శంకుస్థాపన చేస్తున్న పీఆర్కే

మాచర్ల: పట్టణంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యమని వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కేసీపీ అతిథిగృహం నుంచి చెక్కెర బ్రిడ్జి ప్రాంతం వరకు రూ. కోటితో నూతనంగా నిర్మించనున్న రోడ్డుకు ఆయన పూజలు చేసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో అన్ని వార్డులు అభివృద్ధి చేసి ప్రజలకు మంచినీరు, రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను బాగు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాల్లో పలు సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసే బాధ్యత తనదేనన్నారు. ఆయా వార్డుల్లో ప్రజలతో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కేసీపీ సంస్థ జనరల్ మేనేజర్ రమణరావు, హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్, కేసీ సంస్థకు చెందిన పలువురు ప్రతినిధులు, మందా సంతోష్, పి.సిద్ధయ్య, మున్సిపల్ చైర్మన్ ఎం.చిన్న ఏసోబు, కమిషనర్ రమణబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, కౌన్సిలర్లు, షేక్ సుభాని, షేక్ మస్తాన్, మదార్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం

కోలగుట్ల (దుర్గి): పేద ప్రజలందరికి నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని జెడ్పీటీసీ సభ్యుడు శెట్టిపల్లి యలమంద, సర్పంచ్ మద్దికర శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కోలగుట్ల గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి అవసరమైన వారికి సంబంధిత వైద్య నిపుణులతో ఉచిత వైద్య సేవలు, మందులు అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నేతృత్వంలో వైద్య శిబిరాలను ఎటువంటి ఆటంకం లేకుండా ప్రతి ఒక్కరు వైద్య శిబిరానికి హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.రమేష్ కుమార్, ఎంపీడీఓ కె.సమతావాణి, వైస్ సర్పంచ్



కోలగుట్ల వైద్య శిబిరంలో వృద్ధులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మమ్ము శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ సక్కా ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దికర వెంకటరెడ్డి, నలబోతు మంగారావు, వైద్యులు ఎం.సతీష్, ఆశీర్వాదం, కవిత, శివరామకృష్ణ, ఉదయభాను, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేంద్రం, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులున్నారు.

పౌష్టికాహారం అందించడమే జగనన్న గోరుముద్ద లక్ష్యం

పాలువాయి(రెంటచింతల): రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్న పాఠశాలల్లో విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రారంభించినట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని పాలువాయి గ్రామంలో సచివాలయం వద్ద సర్పంచ్ మందలపు విజయలక్ష్మి అధ్యక్షతన గ్రామంలోని వివిధ పాఠశాలలకు వంట పాత్రలను ఆమె డీడీవో యార్ల మహాలక్ష్మితో కలిసి నిర్వాహకులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి రోజు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందచేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఈ పథకాన్ని పాఠశాలల్లో మెనూ ప్రకారం మాత్రమే అందించేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి ప్రతి రోజు



వంట పాత్రలను అందచేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి, డీడీ మహాలక్ష్మి, ఎంపీపీ చౌడేశ్వరి

ఐఎంఎంఎస్‌లో జగనన్న గోరుముద్దను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ జి.అనంత కోటేశ్వరరావు, హెచ్ఎంలు ఎం.ప్రమీల, కె.అమలుబాబు, వీఆర్వో పల్లా రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు మందలపు హనిమిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం..అభివృద్ధి చేశాం ఆశీర్వదించండి



శ్రీనివాసపురంలో ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : అభివృద్ధి చేయటానికి కులం,మతం అవసరం లేదని, అభివృద్ధి మాత్రమే చూసి ఓటు వేయాలని, కుల రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వవద్దని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శ్రీనివాసపురంలో రూ.40 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, రూ.30 లక్షలతో నిర్మించిన గ్రావెల్ రోడ్లను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. 77 మంది పేదలకు ఇంటి పట్టాలను పంపిణీ చేసి రూ.47 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైపులైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో కులాలు, పార్టీలు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామని అన్నారు. దండివాగు ఎత్తిపోతలకు కృష్ణానది నుంచి నీరు అందేలా, హైవే నుంచి శ్రీనివాసపురం వరకు రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాసు చెప్పారు.

పొందుగల సర్పంచ్‌గా షేక్ జరీనా..

మండలంలోని పొందుగల సర్పంచ్‌గా షేక్ జరీనా ఇమాంవలి ప్రమాణస్వీకారం చేశారు. గ్రామ సచివాలయంలో సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జరీనాని ఎమ్మెల్యే కాసు అభినందించి సన్మానించారు. రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎనుముల మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, సొసైటి అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, తహసీల్దార్ కరుణకుమార్, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే సీఎం జగన్‌కు శ్రీరామ రక్ష

రెంటచింతల: రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా నూరు శాతం పారదర్శకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శ్రీరామ రక్ష అని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం 43వ సచివాలయంలో 177వ రోజు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రెంటచింతలలోని ఆంజనేయస్వామి మాణ్యం కాలనీలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా ఎంత ప్రయోజనం చేకూరిందో వివరించారు. పీఆర్కేకు ప్రతి గడపలో ప్రజలే స్వచ్ఛందంగా జగనన్న అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా తమకు కలిగిన లబ్ధిని వివరించారు. దేశ చరిత్రలోనే ఇన్ని సంక్షేమ పథకాలు అతి తక్కువ కాలంలో అమలుచేసిన ఒకే ఒక్క నాయకుడిగా సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని దీంతో అనేక లక్షల కుటుంబాలలో సంతోష వెలుగులు విరజిమ్ముతున్నాయన్నారు. సీఎం జగన్ పాలనను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే మీ చల్లని ఆశీస్సులు, దీవెనలు సీఎం జగన్‌కు అందించాలని కోరారు. కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ పేద ప్రజల జీవితాలను నాశనం చేసిన ప్రజాద్రోహి చంద్రబాబు అన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో మరోసారి చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పావతిరామయ్య, పీఆర్‌డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ పేర్ల చౌడమ్మ, జెడ్పీ వైస్ చైర్మన్ కొంతిరెడ్డి నర్శిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం చిన బ్రహ్మరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, జేసీఎస్ పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ మోర్తల ఉమ, దుర్గిమార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బొద్దూరి బ్రహ్మారెడ్డి, పార్టీ నేతలు మర్రి లూర్దురాజు, బి.సంపూర్ణమ్మ, ఏరువ విజయ్ రెడ్డి, పేర్ల ముత్తయ్య, తుమ్మా ఇన్నారెడ్డి, ఏఈలు షేక్ మస్తాన్ వలి, కె.నరేంద్రారెడ్డి, ఈవోపీఆర్డీ జి. అనంత కోటేశ్వరరావు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరలు పాల్గొన్నారు.



రెంటచింతల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ పీఆర్కే

ఆహా క్యాంటిన్ ప్రారంభించడం అభినందనీయం

మాచర్ల: పట్టణంలో ప్రజలు అత్యధికంగా సంచరించే ప్రాంతమైన అంబేద్కర్ సెంటర్, కూరగాయాల మార్కెట్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు అందుబాటులో ఉండేలా మెప్మా ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆహా క్యాంటిన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న యేసోబు, కమిషనర్ రమణబాబులు అన్నారు. గురువారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ప్రధాన రహదారి వద్ద మెప్మా ప్రాజెక్టు ఆర్పీల ఆధ్వర్యంలో స్థానిక సాహితి మేనేజర్ ఎం.సుబ్బారావు సూచనల మేరకు ఆహా క్యాంటిన్ ఏర్పాటు చేశారు. క్యాంటిన్‌లో ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రూ.25లకు పులిహోర, రూ.25లకు దద్దోజనం, రూ.40లకు భోజనం అందించే విధంగా



చర్యలు తీసుకోవడం జరుగుతోందని చైర్మన్, కమిషనర్లు తెలిపారు. తక్కువ ధరలకు అల్పాహారం అందించేందుకు మెప్మా ప్రాజెక్టు ఆధ్వర్యంలో క్యాంటిన్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, అంజలి, ఆర్పీలతోపాటు పలువురు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించండి



పిడుగురాళ్ల: రెవెన్యూ సంబంధిత సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని తహసీల్దార్ కేఎస్ చక్రవర్తి తెలిపారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలో సచివాలయాల రెవెన్యూ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో రెవెన్యూ సంబంధిత దరఖాస్తును తీసుకునే ముందు క్షుణ్ణంగా పరిశీలించి స్వీకరించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సచివాలయ సిబ్బంది తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారాలపై పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధనలక్ష్మీ, ఆర్ఐ సత్యారెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.